జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 30-07-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 85 పేజీలు: 8 వెల : రూ.7



* నగరంలో కుక్కల బెడద * రాత్రి 11 దాటితే వెంబడిస్తున్న గ్రామసింహాలు * పాదచారులు, వాహనచోదకులపై దాడి * ఆసుపత్రుల వద్ద గుంపులు గుంపులుగా సంచారం * భయాందోళనలో నగరవాసులు
* పట్టించుకోని నగరపాలక సంస్థ అధికారులు
* కు.ని.కే పరిమితమవుతున్న పశుసంవర్ధక శాఖ

# అరుస్తు.. కరుస్తు..!

**శ్రీకాకుళం క్రైం, జులై 29 (వార్త):** శ్రీకాకుళం నగరంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. రాత్రి పదకుండు దాటితే చాలు వాహనచోదకులు, పాదచారులను పరుగులు పెట్టిస్తున్నాయి. గుంపులుగుంపులుగా తిరుగుతూ, వెంటాడుతూ గాయపరుస్తున్నాయి. నగరంలోని ప్రధాన రహదారులే కాకుండా ఏ వీధి చూసినా కుక్కలే కనిపిస్తుంటాయి. వివిధ పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లి రాత్రిపూట ఆర్టీసీ బస్టాండులో దిగుతారు. అక్కడి నుంచి ఇళ్లకు కొందరు నడిచి, మరికొందరు ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు కుక్క గాటుకు గురవుతున్నారు. ఏ ఆసుపత్రికి వెళ్లినా కుక్కగాటుకు గురై ఆసుపత్రిలో చేరినవారు అధికంగా కనిపిస్తున్నారు. చిన్నారులపై కుక్కలు దాడి చేసిన సంఘటనలు కూడా చూస్తున్నాం. శ్రీకాకుళం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు, పాలకొండ రోడ్డు, జడ్పీ రోడ్డు, రైతుబజార్, బలగ, రామలక్ష్మణ జంక్షన్, ఇలా అన్ని ప్రాంతాల్లోనూ ఇవి సంచరిస్తున్నాయి. నగరంలో హోటళ్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అధికంగా కుక్కలు ఉంటున్నాయి. హోటళ్ల నిర్వాహకులు రాత్రివేళల్లో మిగులు ఆహారాన్ని వీటికి పెడుతుండడంతో అక్కడే అవి తిష్ట వేసుకుంటున్నాయి. హడ్కో కాలనీలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. ఈ కాలనీలోనే వందల సంఖ్యలో సంచరిస్తున్నాయి. సమీపంలోనే రిమ్స్ ఆసుపత్రి కూడా ఉంది. ఆస్పత్రి వార్డులు, వరండాలు, పరిసరాల్లో కుక్కలు తిరుగుతుండడంతో రోగులు భయాందోళన చెందుతున్నారు. కుక్కల బెడదపై నగరవాసులు నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లారు. కుక్కల బెడదపై నగరపాలక సంస్థ అధికారులు కూడా తలలు పట్టుకుంటున్నారు. వాటిని ఎక్కడికి తీసుకువెళ్లాలి. ఈ సమస్యను ఎలా పరిష్కరించారో మౌనం వహిస్తున్నారు. ఒక వేళ వాటిని చంపితే జంతుప్రేమికులు కేసులు పెడుతుండడంతో ముందుకు వెళితే గొయ్యి.. అన్న చందంగా మారింది వారి పరిస్థితి. పశు సంవర్ధక శాఖ అధికారులు ఈకుక్కల సంఖ్య పెరగకుండా కు.ని. శస్త్ర చికిత్సలు చేసి చేతులు దులిపేస్తున్నారు. ఈ సమస్య కేవలం శ్రీకాకుళం నగర పరిధిలోనే కాకుండా జిల్లావ్యాప్తంగా ఉంది. ఇకనైనా నగరపాలక సంస్థ అధికారులు కుక్కల బెడదను నివారించేందుకు తగిన చర్యలు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు.





# రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు.. సిక్కోలు క్రీడాకారులు

* వచ్చే నెల 9,10 తేదీలలో విజయనగరం వేదికగా పోటీలు
* ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు

**శ్రీకాకుళం స్పోర్ట్స్, జులై 29 (వార్త):** రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు శ్రీకాకుళం జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. వచ్చే నెల 9,10 తేదీలలో విజయనగరం వేదికగా రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలు జరుగనుండగా జిల్లా స్థాయిలో సోమవారం జట్టు ఎంపికలు నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో టౌన్ హాల్ వేదికగా జరిగిన పోటీలలో జిల్లా నలుమూలల నుంచి విచ్చే క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలను ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషణ్ ఉపాధ్యక్షుడు తైక్వాండో శ్రీను ప్రారంభించి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. నిరంతరం శిక్షణను తీసుకోవడం ద్వారా మెళకువలను నేర్చుకుని పోటీలలో రాణించేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాకి చెందిన క్రీడాకారులు గతంలో ఎన్నో పతకాలను సాధించారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. జూనియర్ బాలికల విభాగంలో అండర్ 42 కె.జిల విభాగంలో బండి శిరీష, ఎబౌవ్ 68 కె.జిల విభాగంలో శిమ్మ నవ్య, అండర్ 68 కె.జిల విభాగంలో గొల్లంగి దుర్గా భవానీ, జూనియర్ బాలుర విభాగంలో అండర్ 45 కె.జిల విభాగంలో దనాల అక్షయ్ కుమార్, అండర్ 59 కె.జిల విభాగంలో రవ్వ వెంకట ప్రీతమ్‌లు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీలకు న్యాయ నిర్ణేతలుగా తైక్వాండో గౌతమ్, సాయిబాలాజీ, గణసాయిలు, కోచ్‌లుగా తైక్వాండో నవీన్, శాప్ కోచ్ లక్ష్మణ్, జోగిపాటి వంశీలు వ్యవహరించారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులను వచ్చే నెల 17 నుంచి 20 వరకూ మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో జరిగే 41వ నేషనల్ జూనియర్ కుర్గీ, 13వ నేషనల్ పూమ్ సే తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటారు.

**1న పింఛన్లు పంపిణీ చేయండి**
* గతంలో ఎదురయ్యే సమస్యలు పునరావృతం కారాదు * జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న శిరీష**
* 'కలింగదళ్' సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే
* ఆనందం వ్యక్తం చేసిన రైతాంగం



లోపల పేజీల్లో



# గోవాలో వలస మత్స్యకారుడు ఎర్రన్న మృతి

* కన్నీరు మున్నీరు వినిపిస్తున్న కుటుంబ సభ్యులు * హుకుంపేట గ్రామంలో విషాదం * ఎర్రన్న కుటుంబాన్ని ఆదుకోవాలని మత్స్యకార సంఘ నాయకుల డిమాండ్

**వజ్రపుకొత్తూరు, జులై 29 (వార్త):** వజ్రపుకొత్తూరు మండలం హుకుంపేట గ్రామానికి చెందిన కొమర ఎర్రన్న (42) మత్స్యకారుడు గోవాలో సోమవారం ఉదయం బోటు ప్రమాదంలో మృతి చెందాడు. కొమర ఎర్రన్న పది రోజుల క్రితం ఉపాధి నిమిత్తం గోవా వెళ్లాడు. సోమవారం ఉదయం సముద్రంలో చేపల వేట చేస్తుండగా బోటు ప్రమాదవశాత్తులో మృతి చెందాడు. దీంతో తోటి మత్స్యకారులు ఈవిషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా బోరుమని విలపించారు. మృతుడికి భార్య నూకమ్మ, పిల్లలు ఉన్నారు. ఈ సంఘటనపై పలాస మత్స్య శాఖ ఫీల్డ్ ఆఫీసర్ కొండ నాగరాజుకు మృతుడు భార్య నూకమ్మ ఫిర్యాదు చేసింది. మృతుడు ఎర్రన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలాగా ఆదుకోవాలని మత్స్యకార సంఘ నాయకులు కొండ అప్పారావు, వంక శాంతారావు, వంక రామారావు, పల్లివూరు సర్పంచ్ మామిడి భాస్కరావులు డిమాండ్ చేశారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## లంపిస్కిన్ వ్యాధి నివారణకు టీకాలు

**సారవకోట, జులై29 (వార్త):** పాడి పశువులకు లంపిస్కిన్ వ్యాధి సోకకుండా ముందస్తు చర్యలుగా వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని సారవకోట పశువైద్యాధికారి రవి సాహు కోరారు. సోమవారం మండలంలోని పలు గ్రామాలలో టీకాలు అందించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ వ్యాధి సోకడం వల్ల పశువులకు మృత్యు భయం లేకపోయినప్పటికీ ఆర్థికంగా పాడి రైతు ఇబ్బందులు పడే పరిస్థితులు వస్తాయని తెలిపారు. దీనిపై పాడి రైతులు తగిన శ్రద్ధ వహించాలని సూచించారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న శిరీష

*** 'కళింగదళ్' సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే * ఆనందం వ్యక్తం చేసిన రైతాంగం**

**మందస, జులై 29 (వార్త):** ఎన్నికల్లో చేసిన వాగ్దానాలకు కట్టుబడి ఎమ్మెల్యే గౌతు శిరీష పరిపాలన మొదలు పెట్టారు. ఎన్నికల్లో ప్రతి చేనుకు నీరు...ప్రతి చేతికి పని అన్న సంకల్పంతో ప్రజల ముందుకు వెళ్ళిన ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం అనంతరం వంశధార సాగునీరు విడుదల చేసి ప్రజల మన్ననలు అందుకున్నారు. అనంతరం గిరిజన గడ్డపై కళింగదళ్ నుండి 3,600 ఎకరాలకు నీటిని విడుదల చేసి టిడిపి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని నిరూపించింది. అసెంబ్లీ సమావేశాలు ముగించుకొని నేరుగా కళింగదళ్ రిజర్వాయర్‌కు చేరుకొని ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ సోషల్ మీడియాలో వైసిపి వారి ప్రేలాపనలకు సమాధానం చెప్పనవసరం లేదని, మన అభివృద్ధే వారికి సమాధానం అని పేర్కొన్నారు. ఐదేళ్లు మంత్రిగా ఉండి చెయ్యలేని.. పని ఒక ఎమ్మెల్యేగా, మంత్రి అచ్చన్నాయుడు సహకారంతో చేసి చూపించామన్నారు. తనకు సన్మానాలు వద్దని, మీరు ఇచ్చిన 40 వేల మెజార్టీ పెద్ద సన్మానమని తెలిపారు.



నాన్న శివాజీ కృషితో నిర్మాణమైన ప్రతీ ప్రాజెక్టు ఆధునీకరణకు పాటుపడుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి విఠల్, నీటిపారుదల శాఖ అధికారులు డీఈఈ వెంకటరమణ, జెఈ మధు, రుక్మిణి బిస్వాల్, మండల పార్టీ అధ్యక్షుడు భావన దుర్యోధన, తాతారావు, లింగరాజు, కర్రయ్య, రుద్రయ్య, నవీన్, చంద్రశేఖర్, బలరాం భిస్వాల్, సురేంద్ర మస్టర్, బాలకృష్ణ, కేశవరావు, ఈశ్వరరావు, గణపతి, శ్రీరామ్, తిరుపతి, ఔగాన ఈశ్వరరావు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



## 130 మందికి నేత్ర పరీక్షలు

**మెళియాపుట్టి, జులై 29 (వార్త):** జిల్లా అంధత్వ నివారణ నివారణ సంస్థ సౌజన్యంతో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యులు ఆధ్వర్యంలో సోమవారం మెళియాపుట్టి నలంద పబ్లిక్ స్కూల్ ఆవరణలో నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 130 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు. 52 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. శిబిరంలో మండల విద్యాశాఖ అధికారులు ఎస్.దేవేంద్రరావు, ఎం.పద్మనాభం, స్థానిక పిహెచ్సి వైద్యాధికారిని అలేఖ్య, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఏపిఎం లలిత, నలంద స్కూల్ ప్రిన్సిపాల్ జె.జె.ఎస్. ప్రతాప్, కంటి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ నీరందించండి



**నరసన్నపేట, జులై 29 (వార్త):** గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో సత్యవరం గ్రామంలో మంచినీటి పునః సరఫరాను నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుళాయిల ద్వారా ప్రతి ఇంటికీ నీటిని అందిస్తామన్నారు. సత్యవరం గ్రామానికి తాగునీరు అందించే పైపులైనుకు భూములిచ్చి సహకరించిన ధర్మాన రామారావు, ధర్మాన సూర్యనారాయణ అనే రైతులను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు, నరసన్నపేట మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కింజరాపు రామారావు, జామి వెంకట్రావు, రోణంకి కృష్ణంనాయుడు, పీస కృష్ణ, వార్డు సభ్యులు బోయిన సతీష్ కుమార్, గొలివి రామారావు, కేలం చిరంజీవి, సురవరపు తిరుపతిరావు, గ్రామ నాయకులు వనమాలి జగదీష్ శర్మ, మెండ గౌరి నాయుడు పాల్గొన్నారు.

## ఆక్రమణల తొలగింపు

**నరసన్నపేట, జులై29 (వార్త):** నరసన్నపేట పట్టణంలోని పలు ఆక్రమణలను పంచాయతీ అధికారులు సోమవారం తొలగించారు. స్థానిక జామియా మసీదు వద్ద కొందరు స్థలాన్ని ఆక్రమించి స్తంభాలను ఏర్పాటు చేశారు. దీన్ని కొందరు సర్పంచ్ శంకరరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు ఈవో చిన్నారావు సమక్షంలో ఈ ఆక్రమణలను పంచాయతీ సిబ్బంది తొలగించారు.

## ఓపెన్‌చానల్‌లో పేరుకుపోయిన గుర్రపుడెక్క

**పోలాకి, జులై 29 (వార్త):** పోలాకి మండల పరిధిలోని డోల కాంప్లెక్సు కూడలి వద్ద ఓపెన్ ఛానల్ గుర్రపు డెక్కతో నిండిపోయింది. దీంతో వంశధార నీరు కిందకు వెళ్లే అవకాశం లేకుండా పోయింది. దీంతో రైతులు వంశధార ఏఈ శ్యామలరావు దృష్టికి తీసుకువెళ్లారు. పూడికలు తొలగించేలా చూడాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా సప్తాహ

**జలుమూరు, జులై 29 (వార్త):** జలుమూరు కేవీఎస్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యా సప్తాహ కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవోలు మాధవరావు, రవిప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు ఇప్పిలి వేణుగోపాలరావు ఉపాధ్యాయురాలు కె.నీలవేణి, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి

**పోలాకి, జులై 29 (వార్త):** బొద్దాం గ్రామ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులైన ఫ్యాన్లు, కుర్చీలు, తాగునీరు అందుబాటులో లేకపోవడం వలన పాఠశాల విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పడుతుంది. దీనిపై గ్రామస్తులతో పాఠశాల సిబ్బంది చర్చించి విద్యార్థుల సంఖ్య పెరగడానికి కృషి చేయాలని కోరారు. గ్రామంలో ఉపాధి పొందిన కొందరు యువత ముందుకు వచ్చి బడి పిల్లల కోసం వాటర్ ప్యూరిఫైయర్ని పాఠశాల సిబ్బందికి అందజేశారు.

## అల్లుకున్న నిర్లక్ష్యం

**నరసన్నపేట, జులై29 (వార్త):** నరసన్నపేట సామాజిక ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలో ఉన్న విద్యుత్ తీగలతో పాటు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు అల్లుకుపోయాయి. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ తుప్పలు పెరిగిపోవడంతో పశువులు వాటిని తినేందుకు వచ్చి విద్యుత్ షాక్‌నకు గురవుతున్నాయి. విద్యుత్ శాఖ సిబ్బంది స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ అల్లుకున్న తుప్పలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# మోసగించి.. భూములు లాక్కున్నారు

**నల్లబొడ్లూరు కొండ ప్రాంతంలో పట్టాలు చూపిస్తున్న బాధితులు**



**మందస, జులై 29 (వార్త):** వైసీపీ ప్రభుత్వం హయాంలో తమను మోసగించి, భూములను లాక్కొన్నారని మందస మండలం బహాడపల్లి పంచాయతీ నల్ల బొడ్లూరుకు చెందిన కొంతమంది గ్రామస్థులు ఆందోళన చేశారు. మాజీ మంత్రి, ఆయన అనుచరులు కొండ ప్రాంతంలో ఉన్న తమ డీపట్టా భూములను తీసుకుని మోసం చేశారని ఆరోపించారు. కంకర తవ్వి రూ.కోట్లకు అమ్ముకున్నారని తెలిపారు. చదును చేసి, నచ్చిన వారికి భూములిచ్చారని వాపోయారు. జీడిమామిడి, పనస, మునగ వేసుకున్న తమ భూముల్లో జగనన్న కాలనీ కట్టేందుకు భూములివ్వాలని.. అందుకు పరిహారం చెల్లిస్తామని చెప్పడంతో నమ్మేశామని వివరించారు. కంకర తవ్వేసి వదిలేశారని తెలిపారు. పేదల కోసమని తన రెండెకరాల్లో నుంచి 50 సెంట్లు తీసుకున్నారని గ్రామ మహిళ బి.కాములమ్మ పేర్కొన్నారు. తనకు కొండ ప్రాంతంలో ఉన్న 30సెంట్ల డీపట్టా భూమిని గత మంత్రి చెప్పారని ఇచ్చానని బి.వాసుదేవరావు అనే వ్యక్తి తెలిపారు. తమ మాట వినక పోతే ఏ పథకమూ అందకుండా వైఎస్సార్ సీపీ నాయకులు చేస్తామని బెదిరించారని వాపోయారు. దీనిపై కలెక్టర్, అధికారులకు విన్నవించుకున్నామని దున్న కాములమ్మ చెప్పారు. కోర్టులో కూడా పీటీషన్ వేశామన్నారు. కార్యక్రమంలో కాములమ్మ, నీల కంఠం, వాసుదేవు, తులసయ్య తదితరులు పాల్గొన్నారు.

# డీజీపురంలో సహపంక్తి భోజనాలు



**సంతబొమ్మాళి, జులై 29 (వార్త):** శిక్షా సప్తాహ కార్యక్రమములో భాగంగా 7వ రోజున తిథిభోజన కార్యక్రమాన్ని దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సహ పంక్తి భోజనాలు చేశారు. 292మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో రోజువారీ మెనూ ప్రకారం కూరగాయల పులావు, కోడిగుడ్డు కూర, చక్కీతో పాటు కొమ్ముశనగలు కూర, అరటి పండు అదనంగా మధ్యాహ్న భోజనములో విద్యార్థులకు పెట్టారు. అదనపు కూర అరటిపండు ఖర్చును పాఠశాల క్రాఫ్ట్ టీచర్ మార్కండేయులు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోత చైతన్య మాట్లాడుతూ గ్రామపెద్దలను పాఠశాల కార్యక్రమంలో భాగస్వామ్యము చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, తిరుపతిరావు, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, కృష్ణవేణి, మార్కండేయులు, రోజా పాల్గొన్నారు.

### దూకులపాడులో..

**నరసన్నపేట, జులై 29 (వార్త):** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఇటీవల నిర్వహించిన శిక్షా సప్తాహ్ కార్యక్రమాలు సోమవారం నాటితో ముగిశాయని ఎంఈఓ ఎంఈఓ శాంతారావు తెలిపారు తెలిపారు. సోమవారం దూకులపాడు పంచాయతీలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

## త్వరలో క్షేత్ర సహాయకుల పోస్టుల భర్తీ

**సారవకోట జులై 29 (వార్త):** సారవకోట మండలంలోని అంగూరు, అన్నుపురం, గొర్రిబంద క్షేత్ర సహాయకుల పోస్టుల భర్తీ ప్రక్రియను వచ్చే నెల 3లోగా పూర్తిచేయాలని ఉన్నతాధికారులు సూచించినట్లు ఉపాధిహామీ పథకం ఏపీవో నారాయణరావు తెలిపారు. అంగూరు క్షేత్ర సహాయకుడు మృతి చెందగా ఆ పోస్టు ఖాళీ అయ్యిందని, అన్నుపురం, గొర్రిబంద క్షేత్ర హాయకులు ఇటీవల రాజీనామా చేసినట్లు చెప్పారు. కిడిమి పోస్టు ఖాళీగా ఉన్నప్పటికీ న్యాయస్థానంలో విచారణలో ఉందన్నారు.

## నీటి ఇంజన్లు స్వాధీనం

**జలుమూరు, జులై29 (వార్త):** కరకవలస గ్రామానికి చెందిన పి.రామారావు తన డీజిల్ ఇంజిన్ చోరీకి గురైందని ఇటీవల ఇచ్చిన ఫిర్యాదు మేరకు జలుమూరు పోలీసులు కేసు నమోదు చేశారు. సరుబుజ్జిలి మండలం వీరమల్లుపేట వద్ద ఏలేటి జనార్ధనరావు, ఆదిరెడ్డి రంగారావు వద్ద 12 నీటి ఇంజిన్లు పట్టుబడ్డాయని, వారిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.మధుసూధనరావు తెలిపారు.

## శిథిలావస్థలో ఐసీడీఎస్ కార్యాలయం

**సారవకోట, జులై 29 (వార్త):** సారవకోట మండల కేంద్రంలోని స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. భవనం పెచ్చులు రాలి కిందపడుతున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం వస్తుందోనని స్థానిక సిబ్బంది బిక్కు బిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. 47 ఏళ్ల కిందట నిర్మించిన ఈ భవనాన్ని తొలగించి నూతన భవన నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## సారా కేసులో జైలు శిక్ష

**పలాస, జులై 29 (వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ మూడవ వార్డు పెంటపద్ర గిరిజన గ్రామానికి చెందిన సవర శాంతమూర్తికి సారా కేసులో జైలు శిక్ష పడిందని పలాస ఎస్సీబీ సీఐ తెలిపారు. 2022లో ఒడిస్సా రాష్ట్రం నుంచి నాటుసారాను తీసుకువచ్చి పెంటిభద్ర పరిసర గ్రామంలో అమ్మకాలు జరిగినందుకు అప్పటి ఎస్ఈబి ఎస్ఐ కోట కృష్ణారావు పట్టుకుని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఆ కేసు పలాస జడ్జి యు.మాధురి జైలు శిక్ష విధించారు.

## సాహిత్‌కు బాల మేధావి పురస్కారం

**పలాస, జులై 29(వార్త):** రామకృష్ణపురంలోని సత్యసాయి విద్యావిహార్‌లో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన సాహిత్‌కు ధర్మపురి సీతారామశర్మ బాల మేధా పురస్కారానికి అందజేశారు. అలాగే రూ.2116 నగదును అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ఉపాధ్యక్షుడు తాలాసు శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి, తల్లిదండ్రులు అరుణ, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అనుదీప్, మురళి, శ్రీనివాస్, గీతానంద్ పాల్గొన్నారు.



## గార పీఎస్ ఎస్పీ తనిఖీ

**గార, జులై 29 (వార్త):** గార పోలీస్ స్టేషన్‌ను సోమవారం సాయంత్రం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. రిసెప్షన్ కేంద్రం, రికార్డుల నిర్వహణ, ప్రాపర్టీ భద్రపరిచే గదులు, పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని ఆదేశించారు. రాత్రి వేళలో ముమ్మురంగా పెట్రోలింగ్ చేయడంతో పాటు గస్తీలు తిరిగి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి అక్రమ రవాణా అరికట్టాలని, అసాంఘిక కార్యకలాపాలు నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు.

## బొరిగివలసలో దోమల నివారణకు చర్యలు

**నరసన్నపేట, జులై29 (వార్త):** బొరిగివలస పంచాయతీలో ఇటీవల కురిసిన వర్షాలకు దోమలు వ్యాప్తి చెందాయి. సోమవారం స్థానిక టీడీపీ నాయకుడు తంగి తారక్ ఆధ్వర్యంలో దోమల నివారణ మందును పిచికారి చేయించారు. ఇంటి పరిసరాల్లో మురుగునీరు లేకుండా చూసుకోవాలన్నారు. మురుగు కాలువల్లో చెత్త వేయవద్దని సూచించారు.

## మృతుడు రమేష్ కుటుంబానికి ఆర్థిక సాయం



**హిరమండలం, జులై 29 (వార్త):** ప్రార్థించే పెదవులు కన్నా... సేవలు చేసే చేతులు మిన్న అని ఎంజీఆర్ యువసేన అధ్యక్షుడు పోతురాజు శ్రీధర్ అన్నారు. సోమవారం హిరమండలం మేజర్ పంచాయతీ మైత్రీ కాలనీకు చెందిన గొండు రమేష్ గత నెల 28న గుండె పోటుతో మరణించాడు. దీంతో రమేష్ స్నేహితులతో పాటు అంధవరపు, కోట్ని వీధులు మహిళలు, యువకులు మానవత్వంతో స్పందించి రూ.2లక్షలు, ఎంజీఆర్ యువసేన అధ్యక్షుడు శ్రీధర్ రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని సేకరించి ఆ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో టి.శివ, ఎ.నారాయణ, డి.శేఖర్ తదితరులు ఉన్నారు.

## కళాశాలకు.. పాఠ్యపుస్తకాలు

**హిరమండలం, జులై29 (వార్త):** ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు గాను ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పాఠ్యపుస్తకాలు చేరుకున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ పిఈఎస్ఎన్ పట్నాయిక్ తెలిపారు. కళాశాలలో జనరల్ కోర్సులకు సంబంధించిన 57, వృత్తి విద్యాకోర్సులకు సంబంధించిన 24మంది విద్యార్థులతో పాటు జనరల్ 66, వృత్తి విద్యాకోర్సులకు సంబంధించిన 33 మందికి పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు వచ్చాయన్నారు. వాటిని త్వరలో విద్యార్థులకు అందజేస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

## రుచికరమైన భోజనాన్ని అందజేయాలి

**హిరమండలం, జులై29 (వార్త):** విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో అందజేస్తున్న భోజనాన్ని రుచికరమైన, నాణ్యమైన భోజనం అందజేయాలని మండల విద్యాశాఖాధికారి కె.రాంబాబు అన్నారు. సోమవారం మండలంలో శిక్షసప్తాహతి వారోత్సవాలు ముగిశాయి. ఇందులో భాగంగా విద్యార్థులతో ఎంఈవో సహపంక్తి భోజనాలు చేశారు. పెద్దకోరాడ ఎంపీపీ పాఠశాలతో పాటు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో సహపంక్తి భోజనాన్ని చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాల్లో భాగంగా మధ్యాహ్న భోజన పథకం రుచికరంగా అందజేయాలనే ఉద్దేశంతో నాణ్యతగా అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.కేశవరావు, ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.రమేష్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్య బలోపేతం కావాలి

### ఎమ్మెల్యే గొండు సతీమణి స్వాతీ శంకర్

**శ్రీకాకుళం రూరల్, జులై 29 (వార్త):** ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే శిక్షా సప్తాహ్ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే గొండు శంకర్ సతీమణి, నియోజకవర్గ టీడీపీ తెలుగు మహిళా అధ్యక్షురాలు స్వాతిశంకర్ అన్నారు. సోమవారం శ్రీకాకుళం రూరల్ మండలం కిష్టప్పపేట మండల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు తిథి భోజనాలను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ సతీమణి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ విద్యావిధానంలో భాగంగా విద్యాభివృద్ధికే శిక్షా సప్తాహ్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపానెరు. శిక్షా సప్తాహ్ కార్యక్రమం ద్వారా పాఠశాలలను సమాజంలో భాగస్వామ్యం చేయడం, చిన్నారులు పుస్తకాలను బట్టీ పట్టకుండా పరిసరాలను చూసి నేర్చుకోవడం జరుగుతుందన్నారు. విద్యా విధానంలో నూతన జాతీయ విద్యా విధానం-2020 గుణాత్మక మార్పులు తీసికొచ్చిందన్నారు. విద్యా రంగంలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం అత్యావశ్యకం అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె



ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు భోజనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సర్పంచ్ సత్యవతి, ప్రధానోపాధ్యాయులు బి. సత్యన్నారాయణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**గార:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ నూతన విద్యావిధానంలో విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీయడమే శిక్షా సప్తాహ్ ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్యే గొండు శంకర్ సతీమణి, నియోజకవర్గ టీడీపీ తెలుగు మహిళా అధ్యక్షురాలు స్వాతిశంకర్ అన్నారు. రూరల్ మండలం సానివాడ మండల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు తిథి భోజనాలను స్థానిక సర్పంచ్ రుప్ప లక్ష్మీ సోమవారం ఆమె అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం.లక్ష్మీ, ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఇన్‌సర్వీసు కోటాను కొనసాగించండి

**పలాస, జులై 29 (వార్త):** పాత పద్ధతిలో ఇన్‌సర్వీస్ కోటాను కొనసాగించాలని కోరుతూ పలాస డివిజన్ వైద్యాధికారులు సోమవారం ఎమ్మెల్యే గౌతు శిరీషకి వినతి పత్రం అందజేశారు. గిరిజన ప్రాంతాలలో నాలుగైదు సంవత్సరాల నుంచి సేవలందిస్తున్నామని, పీజీలో తాము చేరినపుడు వున్న నిబంధనలు మార్చి తమకు అన్యాయం చేయొద్దని వైద్యాధికారులు కోరారు. ఈ సమస్యను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో డాక్టర్ సునీల్ కుమార్, వైద్యులు సంపత్ రావు, విజయ్ కుమార్ రెడ్డి, దేవి, సాయి, శివ, పృథ్వీ ఉన్నారు.

## వ్యాపారవేత్త కొంచాడ సోమేశ్వరరావు మృతి



**మందస, జులై29 (వార్త):** మందస పట్టణానికి చెందిన వ్యాపారవేత్త కొంచాడ సోమేశ్వరరావు మృతి చెందారు. ఎంతో కాలంగా మందసలో వ్యాపారం చేస్తూ, అందరి వద్ద మంచి మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా తనదైన సాయం చేసేవారు. ప్రతీ ఒక్కరినీ పలకరిస్తూ.. వారి బాగోగులను అడిగి, తెలుసుకోవడం ఆయన అలవాటు. ఆయన కుమారుడు షణ్ముఖరావు కూడా వ్యాపారం చేస్తున్నారు. కాగా, సోమేశ్వరరావు మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతిని తెలియజేశారు.

## పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

**పలాస, జులై 29 (వార్త):** పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతని లయన్స్ క్లబ్ పలాస అధ్యక్షుడు హెచ్ వై దొర అన్నారు. ముత్యాలమ్మ కోనేరు పార్కు వద్ద సోమవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు దొర, కార్యదర్శి తమ్మినాన మాధవరావు, ట్రెజరర్ నెమలిపురి అప్పారావు, వీరఘట్టం వెంకటరావు, క్లబ్ సభ్యులు, వాకర్స్ పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి


**సంతబొమ్మాళి, జులై 29 (వార్త):** గ్రామ సచివాలయం పరిధిలోని ప్రతి గ్రామంలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఐవీ రమణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, హౌస్ టాక్స్ ప్యూరిఫికేషన్ తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు ఇచ్చారు. సంతబొమ్మాళి, నౌపడ మేజర్ గ్రామ పంచాయతీలతో పాటు బోరుభద్ర, హెచ్ఎన్‌పేట పంచాయతీలలో పారిశుధ్యం మెరుగపరచడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి గోపాలరావు, పంచాయతీ కార్యదర్శులు డి.శ్రీనివాసరావు, ఎ.మధుకేశ్వరరావు, రాజు, విజయ్ కుమార్, ఎస్.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించి

# ప్రగతిని సాధించాలి

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
- మీకోసంకు 200 అర్జీలు

**శ్రీకాకుళం టౌన్, జులై 29 (వార్త):** సమస్యలు పరిష్కరించి ప్రగతిని సాధించాలని, అందిన అర్జీలకు నాణ్యతతో కూడిన సత్వర పరిష్కారాన్ని అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) మీకోసం కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి 200 అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమద్ ఖాన్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతి రావు, డిఆర్డిఎ, పి.డి కిరణ్, సిఈఓ జిల్లా పరిషత్ వెంకటేశ్వర రావు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రద్ధ, అంకిత భావంతో పనిచేసి జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాలని అన్నారు. ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. పనిచేద్దాం - లక్ష్యాలు సాధిద్దాం అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, జిల్లాలో దృష్టి సారించాల్సిన అంశాలపై శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న సమస్యలను అధిగమించి, ప్రగతిని సాధించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ వారికి అర్జీలు సమర్పించారు. మీకోసం ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో కెఆర్సి ప్రత్యేక ఉప కలెక్టర్ సుదర్శనదొర, ఐసిడిఎస్ పిడి శాంతిశ్రీ, డిఎంఅండ్ హెచ్ఓ డా బి. మీనాక్షి, డిసిహెచ్ఎస్ డా రాజ్యలక్ష్మి, ఎస్సి కార్పొరేషన్ ఇ.డి గడెమ్మ, వెనుకబడిన తరగతులు సంక్షేమ అధికారిణి అనురాధ, విభిన్న ప్రతిభవంతుల అధికారిణి కవిత తదితరులు పాల్గొన్నారు. డ్వామా పి.డి చిట్టి రాజు, జిల్లా ఉద్యాన అధికారి ఆర్.వి ప్రసాద రావు, ఎల్డిఎం సూర్య కిరణ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## బాధితులకు న్యాయం చేయండి

**శ్రీకాకుళం క్రైం. జులై 29 (వార్త):** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరించారు. వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. మొత్తం 58 ఫిర్యాదులను పోలీసు ఉన్నతాధికారులు స్వీకరించారు.

# ఎన్నెన్నో అందాలు




* పలాస డివిజన్‌లో పర్యాటక కేంద్రాలుగా గుర్తిస్తే మేలు
* పాలకుల దృష్టికి తీసుకెళ్లాలని స్థానికుల నిర్ణయం

**మందస, జులై 29 (వార్త):** పలాస డివిజన్‌లో జిల్లాలో ప్రకృతి అందాలకు కొదువలేదు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన కొన్ని ప్రాంతాలు పర్యాటకులను ఆహ్లాదపరుస్తున్నాయి. ప్రసిద్ధ పుణ్య క్షేత్రాలు, హైవే, బీచ్‌లు, చారిత్రాత్మక ప్రాంతాలు, జలపాతాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు ఇలా చెప్పుకుంటే పోతే.. ఎన్నో.. ఇంకెన్నో.. పలాస, వజ్రపు కొత్తూరు, మందస, సోంపేట, కవిటి, కంచిలి, నందిగాం, ఇచ్ఛాపురం తదితర ప్రాంతాల్లో పర్యాటక కేంద్రాలున్నాయి. ఇవన్నీ పలాస రెవెన్యూ డివిజనల్ కేంద్రంలో ఉన్నాయి. వీటిని అభివృద్ధి చేస్తే.. ఆదాయంతో పాటు ఆయా ప్రాంతాలకు ఎంతో గుర్తింపు వస్తుంది. సుమారు 60 కిలోమీటర్ల పరిధిలో ఆయా మండలాలు న్నాయి. అదే విధంగా రట్టి, బారువా, అక్కుపల్లి, భావనపాడు, మూలపేటపోర్టు, రట్టి వల్లభనారాయణస్వామి, పల్లపు టూరు.. వీటన్నింటిని విలేజ్ టూరిజం హబ్ మార్చితే ఈ ప్రాంతాలకు మేలుతో పాటు గుర్తింపు వస్తుందని స్థానికులు కోరుతున్నారు. మందస మండలం సరిహద్దులో మహేంద్రగిరులున్నాయి. ఒడిశా ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతోంది. కానీ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో గల ఈ గిరులను మందస నుంచే మహాశివరాత్రికి కాలినడకన మహేంద్ర గిరులకు భక్తులు వెళ్తారు. ఏపీ ప్రభుత్వం పట్టించుకుని.. సౌకర్యాలు కల్పిస్తే.. నిరంతరం పర్యాటకులు మహేంద్రగిరుల్లోని అందాలను, ఆధ్యాత్మికతను దర్శించడానికి వెళ్లే అవకాశం ఉంది. అదేవిధంగా ఏఓబీలో గల కళింగదళ్ జలాశయం కూడా పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఎంతో చరిత్ర కలిగిన మంజూష (మందస) రాజావారి కోట, శ్రీవాసుదేవ పెరుమాళ్ ఆలయం, దాలసరి జలపాతాలు, ఉద్దాన ప్రాంతం కూడా ఉన్నాయి. ఉద్దానం ప్రాంతంలో మంచి పర్యాటక కేంద్రాలున్నాయి. గతంలో వీటిలో కొన్ని ప్రాంతాలను పాలకులు అభివృద్ధి చేసి, పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని హామీలిచ్చారు. కానీ, అవన్నీ నీటిమీద రాతలుగా మారాయి. పలాస, మందస, వజ్రపుకొత్తూరు, సోంపేట మండలాలు 40 కిలోమీటర్ల పరిధిలో ఉన్నాయి. పర్యాటకులను ఆకర్షించే కేంద్రాలున్నాయి. టూరిజం హబ్ ఈ ప్రాంతాన్ని మార్చడానికి పాలకులు కృషి చేయాలని ఆయా ప్రాంతీయులు కోరుతున్నారు. కాగా, ఈ ప్రాంతానికి చెందిన ఇంజినీర్ బొడ్డు రామకృష్ణ మాట్లాడుతూ ఆయా ప్రాంతాల ప్రాధాన్యతను ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్తామని, పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని చెప్పారు.











## వీల్‌చైర్ పోటీలో దివ్యాంగుని ప్రతిభ

**ఇచ్ఛాపురం, జులై 29 (వార్త):** తులసిగాం గ్రామానికి చెందిన పండూరు తులసయ్య అనే దివ్యంగుడు కోయంబత్తూర్‌లో జరిగిన సౌత్ జోన్ వీల్ చైర్ బాస్కెట్‌బాల్ 2024 తెలంగాణ టీం తరుపున పాల్గొన్నారు. తెలంగాణ టీం రన్నర్‌గా నిలిచింది. అక్టోబర్లో జరిగే 8 వ నేషనల్ వీల్ చైర్ బాస్కెట్‌బల్ పోటీల్లో తెలంగాణ టీం ఎంపికైంది.

## రోటరీ సేవశ్రీ అవార్డ్ 'దక్కత'కి ప్రదానం





**ఇచ్ఛాపురం, జులై 29 (వార్త):** విశాఖపట్నం ఏ వన్ గ్రాండ్ హెూటల్ లో రోటరీ క్లబ్ వీడ్ వాట్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ప్రెసిడెంట్ సన్మాన కార్యక్రమాన్ని రోటరీ గవర్నర్ ఎం.వెంకటేశ్వరరావు, రోటరీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ రాజు సుబ్రహ్మణ్యం జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. 28ఏళ్లు రోటరీలో సేవలు చేసినందుకు గాను దక్కత కృష్ణమూర్తిరెడ్డి కి రోటరీ సేవశ్రీ అవార్డును ప్రదానం చేశారు. రోటరీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ రాజు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పాస్ట్ ప్రెసిడెంట్స్ సేవలను గుర్తించి రోటరీ గవర్నర్ వెంకటేశ్వర రావు మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. ప్రతీ ఫాస్ట్ ప్రెసిడెంట్స్ కూడా క్లబ్బు బలోపేతానికి సమాజ సేవ చేయడానికి కృషి చేయాలన్నారు. అందులో భాగంగా ఇచ్ఛాపురం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ దక్కత కృష్ణమూర్తి రెడ్డి రోటరీలో మంచి కార్యక్రమాలు, సమాజ సేవ చేసినందుకు రోటరీ సేవశ్రీ అవార్డును ప్రదానం చేశారు. డి.త్రినాథ రెడ్డి,రామన్, డి. కృష్ణారావు, నరేంద్ర ప్రాణిగ్రహి, మల్లికార్జునరావు, వి.కె.ప్రసాద్, నవీన్ చౌదరి, కె. రామకోటి వారిని సన్మానించారు. దక్కత కృష్ణమూర్తి రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ బలోపేతానికి, సమాజ సేవ, తదితర కార్యక్రమాలు చేయడానికి కృషిచేస్తానన్నారు. తనను సన్మానించిన రోటరీ గవర్నర్ యమ్. వెంకటేశ్వర రావుని, రోటరీహాయ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ రాజు సుబ్రహ్మణ్యంకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రోటరీ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సెక్రటరీ పి. దినేష్ కుమార్, పి. వెంకటేష్ పాల్గొన్నారు.

## ధనవతికి స్వర్ణనంది అవార్డు ప్రదానం



**ఇచ్ఛాపురం, జులై 29 (వార్త):** ప్రముఖ గాన కళాకారిణి పెదిని ధనవతి హైదరాబాదులో స్వర్ణ నంది అవార్డు అందుకున్నారు. మెగా ఎంటర్ప్రైజెస్ మేనేజింగ్ డైరక్టర్ శిరీష రెడ్డి ఆధ్వర్యంలో, ప్రముఖ కళాకారులకు 'కళాకార్ సేవరత్న' అవార్డ్స్‌తో సన్మానిస్తున్నారు. హైదరాబాదు త్యాగ రాజ ఆడిటోరి యంలో గాత్ర కళాకారిణి శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన పెదిన ధనావతికి స్వర్ణ నంది అవార్డు ప్రదానం చేసి సన్మానించారు. యాక్టర్ సురేష్ చేతులు మీదుగా అవార్డును అందజేశారు.

## రమణమూర్తి దంపతులకు సన్మానం

**సంతబొమ్మాళి, జులై 29 (వార్త):** సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ పరిధిలో లక్ష్మీపురం గ్రామానికి చెందిన తంగి రమణమూర్తిని గ్రామస్థులు సోమవారం సన్మానించారు. ఎంఈవోలు చిన్నవాడు, అర్జునుడు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి రమణమూర్తి సేవలు అభినందనీయమన్నారు. ఈ పాఠశాల కోసం మరో అదనపు గది ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. సన్మాన గ్రహీత రమణమూర్తి స్పందిస్తూ ఈ విషయమై కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళతానన్నారు. లక్ష్మీపురం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డి సూరిబాబు, బి.సావిత్రమ్మలు, గేదెల శివారెడ్డి పాల్గొన్నారు.



# 1న పింఛన్లు పంపిణీ చేయండి

* గతంలో ఎదురైయే సమస్యలు మళ్ళీ పునరావృతం కారాదు * జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్





**శ్రీకాకుళం టౌన్, జులై 29 (వార్త):** గతంలో ఎదురైన సమస్యలు మళ్ళీ పునరావృతం కాకూడదని, ఆగస్టు 1న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ శతశాతం జరగాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 5.30కి పంపిణీ ప్రారంభం కావాలన్నారు. మునిసిపల్ కమిషనర్‌లు, మండల అభివృద్ధి అధికారులు ముందు రోజు నగదు బ్యాంకుల నుండి డ్రా చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ ల పంపిణీ నిమిత్తం సచివాలయ అన్ని శాఖల సిబ్బంది పాల్గొనాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమద్ ఖాన్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టు అధికారి కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వెంకటేశ్వరరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్య కిరణ్, గ్రామ, వార్డు సచివాలయ నోడల్ అధికారి వాసుదేవరావు తదితరులు హాజరైయారు.

### బేబీ ఫీడింగ్ రూం ప్రారంభం

పాలిచ్చే తల్లులకు ప్రత్యేకగది అవసరమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమానికి వచ్చే పాలిచ్చే తల్లులకు, మహిళలకు, జిల్లా పరిషత్ లో పనిచేసే మహిళా ఉద్యోగులకు ఉపయోగపడేలా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రత్యేకంగా ఒక గదిని ఏర్పాటు చేశారు. సోమవారం జిల్లాపరిషత్ సమావేశ మందిరం ప్రక్క గదిలో ఏర్పాటు చేసిన గదిని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లల జననాల రేటును పెంచడానికి, ఆడపిల్లలను రక్షించడానికి, బేటీ బచావో బేటీ పడావో కింద బేబీ ఫీడింగ్ రూమ్‌లను తెరవడం జరిగిందన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పంచాయతీ రాజ్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. శ్రీకాకుళం, టెక్కలి, పలాస, నరసన్నపేట ఆర్టీసీ బస్టాండ్‌లో బేబీ ఫీడింగ్ రూంలు త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413